విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 21 జూన్ 2025 | 8 పేజీలు

నేడు ప్రపంచ యోగా దినోత్సవం

జిల్లాలో 6200 ప్రాంతాలలో నిర్వహణ

సామర్థ్యానికి తగిన విధంగా సమీకరణ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్లోని, జాయింట్ కలెక్టర్ చాంబర్ లో జెసి శుభం బన్సల్ తో కలిసి శనివారం నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవనికి ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మే నెల 21వ తేదీ నుండి

2

పింఛన్... ఇంకెన్నాళ్లకో..?

- వితంతువుల ఎదురుచూపులు
- జిల్లాలో 2921మంది లబ్ధిదారులు
- నగదు పంపిణీలో జాప్యం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: భర్తలను కోల్పోయి ఆదరణ కరువైన వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించి ఆదుకోవాలనే ప్రభుత్వ లక్ష్యం పింఛన్ నగదు చెల్లింపు లో జాప్యం విమర్శలకు దారితీస్తోంది.పింఛన్ దారుడైన భర్త చనిపోతే అతని భార్యకు వెంటనే పింఛన్ మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించిన విషయం తెలిసిందే.అమలు చేసే విషయంలో సంబంధిత అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

- వార్త తరువాయి 2వ పేజీలో

మామిడి రైతును ఆదుకుంటాం: కలెక్టర్

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రతి మామిడి రైతులను ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. మండలంలోని ఏబిసి (ఫ్రూట్స్)అన్నూరు యూనిట్ జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద శుక్రవారం మామిడి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. మామిడి రైతును జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం జూలై వరకు కాయలను కొనుగోలు చేసుకోవాలని

2లో

శాఖల సమన్వయంతో నేరాలను అరికట్టవచ్చు

- జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు అర్చన మంజుదార్
- జిల్లాల్లో మహిళలపై జరుగుతున్న నేరలను అరికట్టే దిశగా కృషి చేస్తాం: కలెక్టర్
- మహిళా సాధికారత దిశగా కృషి చేస్తాం : ఎస్పీ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : ప్రారంభ దశలో వివిధ శాఖల సమన్వయంతో మహిళకు కావాల్సిన అవసరాలను తీర్చగలితే వారి మీద జరుగుతున్న నేరాలను అరికట్టవచ్చు అని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు అర్చన మంజుదార్ తెలిపారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హోలు నందు జన్ సున్వై పై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్,

- తరువాయి 2లో

8 గంటల పనిని కొనసాగించాలి

- స్కీం వర్కర్లకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు పరచాలి
- కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా తిరుపతి ఆర్డిఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా
- జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఈనెల 14వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్ర సమన్వయ సమితి సమావేశమై ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద ఏఐట ియుసి ,సిఐటియు, ఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐట ియుసి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఐఎఫ్టియు జిల్లా నాయకులు వెంకటరత్నములు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సెర వేగంగా అమలు పరుస్తున్నారని

2లో

పింఛన్ ఇంకెన్నాళ్లకో

(మొదటి పేజీ తరువాయి)

అసలేం జరిగిందంటే..: జిల్లాలో ఎన్టీఆర్ పింఛన్ భరోసా పథకం ద్వారా దరఖాస్తు చేసుకుని అర్హత కలిగిన వితంతు పింఛను లబ్ధిదారులు 2921మంది పింఛన్ నగదు కోసం ఎదురుచూస్తున్నారు.కూటమి ప్రభుత్వం వితంతువులకు నెలకు 4000 చొప్పున జూన్ 12 వతేదీ కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఆ దిశగా ప్రభుత్వం ప్రకటనలు కూడా చేసింది.అయితే జూన్ 20 గడుస్తున్నా వితంతువులకు పింఛన్లు అందలేదని ఎదురుచూస్తున్నారు.కాగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 2023 నవంబర్ నుంచి వృద్ధాప్య ఫించన్ పొందుతూ భర్త మరణిస్తే ఆయా వితంతువుకు పింఛన్ అందించాలని మంత్రి వర్గం ఆమోదించింది.వితంతువులకు తక్షణం పింఛన్ అందించాలనే లక్ష్యం తో గ్రామ,వార్డు సచివాలయాలకు ప్రభుత్వం అర్హుల జాబితా అందించింది.అయితే వితంతు పింఛన్ల పంపిణీ యాగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ కార్యక్రమాల వల్ల అధికారులు,సిబ్బంది బిజీగా వున్న కారణం గా ఆగిందని సమాచారం.డిఆర్డీఏ అధికారులు స్పందించి పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇదే విషయమై డిఆర్డీఏ ఎపిడి రవికుమార్ వివరణ కోరగా యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు బిజీగా ఉండడం వల్ల జూన్ 12 న పంపిణీ చెయ్యాల్సిన వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమం వాయిదా పడింది.త్వరలో ప్రభుత్వ ఆదేశాలతో పింఛన్లు అందించడం జరుగుతుందని వివరించారు.

నేడు ప్రపంచ యోగా దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి) జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 కార్యక్రమల్లో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు అందరి అధికారుల సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని అందుకు అధికారులను అభినందిస్తున్నామని తెలిపారు. నేడు జరగనున్న ప్రపంచ యోగ దినోత్సవం జిల్లాలో 6200 ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లను శు క్రవారం సాయంత్రం లోపు పూర్తి చేస్తామని, జిల్లాలోని వేదికల ఇన్చార్జిలకు, మున్సిపల్ కమిషనర్లకు ఎంపీడీవోలకు తగు సూచనలు కూడా జారీ చేసి నేటి రోజున నిర్వహించనున్న ప్రపంచ యోగ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేలా కృషి చేస్తామని కలెక్టర్ కు తెలిపారు.

8 గంటల పనిని కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి) 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేస్తున్నారని. దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు పోరాడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుకే పోరాటాలకు పదులు పెట్టాలని కార్మిక వర్గం రోడ్లపైకి రావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాలు వెనుకకు తీసుకునేలాగా పోరాటం జరగాలన్నారు. రాష్ట్రంలో 4 వ తేదీన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. సమావేశంలో 8 గంటల పనికిరాని రద్దు గురించి 10 గంటలు పని చేయించుకోవచ్చు అలాగే మహిళా కార్మికులు రాత్రి షిఫ్టులు కూడా పని చేయించుకోవచ్చు దానికి మహిళా కార్మికుల అనుమతి అవసరం లేదని. తీర్మానం చాలా దుర్మార్గమైన విషయమే అలాగే స్కీమ్‌లలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్స్ కూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి వర్తించడం లేదని అది అందరికీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని కదిలించి కార్మిక వర్గాన్ని పోరాటాలకు సన్నద్ధం చేద్దామని వారు పిలుపు నిచ్చారు. రాష్ట్రం లో కుర్చీ కోసం కొట్లాట - పదవుల కోసం పోట్లాట అధికారం కోసం ఆరాటం మనం చూసాం కానీ పార్టీలు మారిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పోయి చంద్రబాబునాయుడు వచ్చిన మన సమస్యలు మారలేదు మన కష్టాలు తీరలేదు అందుకే అన్ని స్వయంగా కార్మిక సంఘాలు ఒకచై జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అందుకోసం కార్మిక వర్గం ఐక్యమై పోరాటాలకు పదులు పెట్టాలని కార్మిక వర్గం ను కదిలించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి కార్మిక వర్గం సత్తా చాటాలని అందుకు జూలై 9 సార్వత్రిక సమ్మె వేదిక కావాలి అని వారు అన్నారుఇంకా ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి అధ్యక్షత వహించారుఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథం ఏఐటియుసి నగర అధ్యక్షులు కేవై రాజా నాయకులు వెంకటేష్ సురేష్ మహేంద్ర రామకృష్ణ పద్మనాభరెడ్డి శ్రీనివాసులు రైల్వే బాల ప్రమీల బాబు నాగరాజు సుధాకర్ పార్వతి కాశి భాస్కర్ వాణి నవీన్ సిఐటియు నాయకులు మాధవ్ జయ చంద్ర వేణుగోపాల్ బుజ్జి ముని రాజా రమేష్ ఐఎఫ్టియు నాయకులు విజయ్ కుమార్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి) కలెక్టర్ ఆదేశించారు. మామిడికాయ రైతులను పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వరరాజు మాట్లాడుతూ మామిడి రైతులు సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రోజుకు 250-300 ట్రాక్టర్లు క్రాసింగ్ చేస్తుందని తెలిపారు. ట్రాక్టర్ల డ్రైవర్లకు వసతులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్ రెడ్డి, మేనేజర్ వెంకటేష్,జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, ఎంపీడీవో చంద్రమౌళి, తహసీల్దార్ నాగరాజు, ఏవో హేమలత రైతులు దాము చంద్రమౌళి రెడ్డి రాము హేమాద్రి రెడ్డి రవిరాజు మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, రాజేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

నేరాలను అరికట్టవచ్చు

(మొదటి పేజీ తరువాయి) ఎస్పి హర్షవర్ధన్ రాజు, తో కలిసి అర్చన మంజుదార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శాఖలోనూ అంతర్గత మహిళా కమిటీని ఏర్పాటు చేయాలని తెలిపారు. పని చేసే ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న నేరాలను నిరోధించాలంటే ప్రభుత్వ ప్రైవేటు సెక్టార్లు పోష్ యాక్ట్ ను పటిష్టం చేయాలన్నారు. రాష్ట్రాలలో బాల్య వివాహాలు జరగడం వలన యుక్త వయసులోని గర్భం దాల్చడం వంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి అరికట్టే దిశగా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ సూచనలు క్రమం తప్పకుండా పాటించి లైన్ డిపార్ట్మెంట్ సహకారంతో జిల్లాలో మహిళల పై జరుగుతున్న నేరాలను అరికట్టే దిశగా కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో నీ గ్రామ, వార్డు సచివాలయం మంచి సిస్టమ్ ఉందని, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్ అందుబాటులో ఉంటారని తెలిపారు. లైన్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో మహిళల సమస్యలను పరిష్కరించేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము అని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ సూచనలు మేరకు జిల్లాలోని మహిళలు పడిన జరుగుతున్న నేరాలపైన అరికట్టే దిశగా ఫోకస్ చేస్తామని తెలిపారు. మహిళా సాధికారత సాధించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ మెంబర్ రోఖాయా బేగం, మహిళా పోలీస్ డిఎస్పి శ్రీలత, కృష్ణకుమారి జాయింట్ డైరెక్టర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే..

వ్యాధులకు దూరంగా ఉండవచ్చు

– సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య

విశాలాంధ్ర - రేణిగుంట: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటయ్య తెలియజేశారు. శుక్రవారం ఫ్రైడే కార్యక్రమాన్ని గురువరాజు పల్లి పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు నిల్వ ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగు, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు , వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం ఏ.ఎన్.ఎం. జ్యోతి రాణి మాట్లాడుతూ 2047 సంవత్సరానికి సికిల్ సెల్ అనీమియాను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నది అన్నారు. ఈనెల 19వ తేదీ నుండి జూలై మూడో తేదీ వరకు ప్రజల్లో సికిల్ సిల్ రక్తహీనత పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని వివరించారు. రోగ నిధారణ చికిత్స ఆలస్యం కావడం వంటి కారణాల వలన ఈ సికిల్ సిల్ అనిమీయ ప్రమాదకరంగా మారుతుందన్నారు. ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్, ఆశా కార్యకర్తలు చాముండేశ్వరి, దేవి ప్రజలు పాల్గొన్నారు.

చిల్లకూరు తహశీల్దార్ కార్యాలయంలో

రెవెన్యూ డే

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు తాహాశీల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం, తాహాశీల్దారు కార్యాలయం ఆవరణలో రెవెన్యూ-డే సందర్భంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల జీవితాలలో రెవెన్యూ శాఖ నిరంతరం కలిసే ఉంటుంది అని తహశీల్దార్ తెలిపారు. ఒక వ్యక్తి పుట్టినప్పుడూ బర్త్ సర్టిఫికెట్, పాఠశాలలో చేరాలంటే కుల ధ్రువీకరణ , ఆదాయ ధ్రువీకరణ తామే ఇస్తామని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో , ఉన్నతాధికారులు, శాసనస భ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రి, గవర్నర్, ప్రధానమంత్రి, రాష్ట్రపతి యెవరు వచ్చిన సమయంలో నైనా రెవెన్యూశాఖ వారు తప్పకుండా ఉండి పనులు చక్కబెడుతున్నారు, విజయవంతం చేస్తున్నారు అని ప్రకటించారు. శెలవులు ఉండవు మరియు విపరీతమైన పని ఒత్తిడికి తట్టుకొని విధినిర్వహణ చేయడం జరుగుతుంది అని ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని కోరారు. తెలుగుదేశం స్థానిక నాయకులు చిల్లకూరు పట్టాభి రెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, ఉప తాహాశీల్దారు జ్యోతి, సర్వేయర్ మల్లికార్జున రావు ,ఆర్ ఐ పూర్ణ చంద్ర, విఆర్ వొల నాయకులు గిద్దలూరు రమణయ్య, బుడతాటి శ్రీనివాసులు, విఆర్వో లు , రెవిన్యూ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

2025 నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థులప్రభంజనం

– నవోదయ విద్యాలయాలకు ఎంపికైన 54 మంది విశ్వం విద్యార్థులు

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ స్థాయిలో 2025-2026 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ 2వ జాబితా ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ఎస్.హృతిక్ రాయల్, సలాడీ భువనేష్, ఎం.నిహంత్ కుమార్, డి.మహిదర్ ఎంపిక అయ్యారు.వీరితో పాటు ఆర్.మనీషా, కే.ముని రూపేష్, ఏ.సంతోష్ పరాశర్,ఎన్.లాస్య చరిత, జే.పూర్ణ సాయి రెడ్డి, రామ్ తేజ,హరిత,లోకేశ్వరి,భావన,కావ్య, విక్రమ్, గోపిక,జీవన్ సాయి రెడ్డి,శరత్ చంద్ర,నవదీప్ యాదవ్,జాహ్నవి, జస్వంత్, మిథున్ మిహోల్,నితీష్ సాయి,సోహిని, అబ్యూదయి,సోహిత్ తదితరులతో పాటు మొత్తం 54 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డాॱఎయన్. విశ్వనాథ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి,కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్ లు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జాతియ స్థాయిలో జరిగే సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాదిస్తునట్ల తెలియచేశారు. 2026 నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు అని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకం

- రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో తహసిల్దార్ రాజశేఖర్

విశాలాంధ్ర - సత్యవేడు: ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకంగా మారిందని సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ చెప్పారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రి యలో కూడా రెవెన్యూ శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నట్టు గుర్తు చేశారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడంలో రెవెన్యూ శాఖ కీలకమన్నారు. అయితే ఎన్నికల సమయంలో రెవెన్యూ ఉద్యోగులు రాత్రనక పగలనక విధులు నిర్వర్తించడం వల్ల ఒత్తిడికి గురవుతారన్నారు. దీంతోపాటు రెవెన్యూ శాఖ ద్వారా దాదాపు 78 సేవలను ప్రజలకు అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం రాకమునుపే ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20వ తేదీన రెవెన్యూ బోర్డు ఏర్పాటు అయినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ప్రతి ఏడాది జూన్ 20వ తేదీన రెవెన్యూ డే ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. అనంతరం తహసిల్దారు రాజశేఖర్కు,డిటి త్యాగరాజు, ఇన్చార్జ్ ఆర్ఐ సురేష్ తదితరులకు రెవెన్యూ సిబ్బంది సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం రెవెన్యూడేను పురస్కరించుకొని పలువురు లబ్ధిదారులకు కులం, ఆదా యం,కుటుంబ ధ్రువీకరణ పత్రాలను తహసిల్దార్ రాజశేఖర్ అందించారు. ఈ కార్యక్ర మంలో వీఆర్వోలు వినోద్ కుమార్,రమేష్,శేఖర్,కలైవర్ణ, విక్రాంత్,త్రివేణి, మోహన్‌రాజ్,డేటాఎంట్రీఆపరేటర్ మాధురి,పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భర్త కోసం చెవిరెడ్డిలక్ష్మి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట గ్రామంలో వెలసిన ప్రతినిత్యం యజ్ఞయోగాలతో పూజిస్తూ మహోన్నత శక్తులు కల్గిన శ్రీశక్తి చాముండేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో చెవిరెడ్డి లక్ష్మీ తన భర్త చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అతిత్వరగా బెయిల్ మంజూరు అయి తిరిగి ప్రజాసేవలో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ,పెద్ద సంఖ్యలో మహిళలతో కలిసి శ్రీశక్తి చాముండేశ్వరి అమ్మ వారికి శుక్రవారం రాహుకాల అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏనాడు మద్యంను ప్రోత్సహించే వ్యక్తి కాదని అలాంటి వ్యక్తి పైన తప్పుడు కేసులు పెట్టడం ఆశ్చర్యంకరంగా ఉందని,ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసే ప్రజా నాయకుడిగా ప్రజల ఆశీస్సులు తమ భర్తపై మెండుగా ఉన్నాయని ఆమె అన్నారు. తమకు న్యాయస్థానాల పైన పూర్తి నమ్మకం ఉందని కడిగిన ముత్యంలా అతి త్వరలో ఆయన బయటకు వచ్చి మరింత ప్రజాసేవ చేస్తారని ఆమె ఆశించారు. ఈ కార్యక్ర మంలో తుమ్మలగుంట గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : తహసీల్దార్

విశాలాంధ్ర - గూడూరు : కొంతమంది సిబ్బంది చేసే పనుల వల్ల మొత్తం రెవిన్యూ వ్యవస్థ పై ప్రజల్లో అప నమ్మకం వస్తుందని కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొన్ని పనులు ఆలస్యం అవుతున్నాయని ప్రజలకు ఎప్పుడు రెవెన్యూ శాఖ సేవలు అందిస్తుం దని గూడూరు తాసిల్దార్ చంద్రశేఖర్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని మెప్మా భవనంలో తాసిల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవిన్యూ డే సమావేశం నిర్వహించారు. పలువురు రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా గూడూరు తాసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో అన్ని ఆన్లైన్ వ్యవస్థ వచ్చిందని కొన్ని సాంకేతిక కారణాల వల్ల సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వలేకపో తున్నామని అయితే ప్రజలు తాసిల్దారు వీఆర్వోలు సక్రమంగా పనిచేయడం లేదని అనుకుంటున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు సాధ్యమైనంతవరకు ప్రజల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ కృషి చేస్తుందని తెలిపారు .ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ ,నాయ కులు మట్టంశ్రావణిరెడ్డి,రాజు ,పెంచలయ్య ,వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

సోలార్‌తో విద్యుత్ ఆదా

విశాలాంధ్ర - గూడూరు : ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తుందని అలాగే బ్యాంకు లోన్ మంజూరు చేయడం జరుగుతుందని సోలార్ కరెంటు వల్ల విద్యుత్ ఖర్చును ఆదా చేసుకోవచ్చని గూడూరు ఎలక్ట్రికల్ ఈ. ఈ నరేందర్ రెడ్డి వెల్లడించారు గూడూరు రెండో పట్టణ పరిధిలోని ప్రైవేటు కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థ గూడూరు డివిజన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పై విద్యుత్ వినియోగదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు సోలార్ కరెంటు పై వినియోగదారులకు ఉన్న సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ కరెంటు ఏర్పాటు చేసుకోవచ్చని దీని ద్వారా విద్యుత్ ఖర్చును ఆదా చేసుకోవచ్చు అని తెలిపారు. సోలార్ కరెంటుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని అలాగే బ్యాంకులో రుణాలు మంజూరు చేస్తాయని ప్రజలు వీటిపై అవగాహన పెంచుకొని సోలార్ కరెంటును ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు .ఈ సమావేశంలో పలు సోలార్ కంపెనీల ప్రతినిధులు, విద్యుత్ సిబ్బంది,వినియోగదారులు పాల్గొన్నారు .

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు: ఏఐటియుసి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి ఇలపా నాగేంద్ర బాబు ఆక్రోషం వెలిబుచ్చారు. కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా సూళ్లూరుపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన ధర్నా నుద్దేశించి వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 10 విధానంగా మారుస్తానని ముఖ్యమంత్రి ప్రకటించడం దుర్మార్గమని అదే సందర్భంలో షిఫ్టుల పద్ధతిలో ఉద్యోగాలు చేసే మహిళలకు రాత్రిపూట ఉద్యోగ బాధ్యతలు ఇవ్వడం శోచనీయమని ఇటువంటి కార్మిక వ్యతిరేక పద్ధతులను ప్రభుత్వాలు విడనాడాలని హితవు పలికారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదని చాలీచాలని వేతనాలతో బ్రతుకులు వెల్లదీస్తున్న సదరు కార్మికులకు సంక్షేమ పథకాలనైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ అంగన్వాడి వంటి స్కీం వర్కర్లను వెట్టి చాకిరి చేసేటువంటి బానిస లుగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు తీర్పులను ఉద్దేశించి కనీస వేతనం 35 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు విశాఖ ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం దుర్మార్గమని వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని అంతే కాకు ండ విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడకపోతే జరగబోవు కార్మిక ఉద్యమా లకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించి తాసిల్దార్ నరసింహారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు టి.రమణ య్య, నాయకులు బాలు,చెంచమ్మా,ఖాసిం, శీనయ్య,ఉదయ్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - కార్వేటిన గరం : కార్వేటినగరం పట్టణం ఉర్దూ స్కూల్ నందు శుక్రవారం పిల్లల తల్లి తండ్రులు, ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశం ఎంఈవో విజయకుమార్ నిర్వహించరు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కలదు 1 వ తరగతి నుండి 7 వ తరగతి వరకు విద్యార్థులకు మంచి ఉపాధ్యాయులతో ఉర్దూ బోధన చేస్తున్నారు, ఉర్దూ తో పాటు ఇంగ్లీష్, తెలుగు భాషల్లో కూడా బోధన ఉంటుందని,గ్రామస్థులు పిల్లల తల్లి తండ్రులు సహకరించి ఉర్దూ స్కూల్ నందు పిల్లలను చేర్పించి, స్కూల్ అభివృద్ధికి తోడ్పడాలని తెలియచేశారు. స్కూల్ నందు పిల్లలు నమోదు ప్రక్రియ పెరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.ఈ. వో.2 మనోజ్ కుమార్,గావర్నమెంట్ ఖాజీ కే.జాఫర్ అలీ,జిల్లా మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సందాని,ఎం.పి.పి.మెయిన్ స్కూల్ హెచ్.ఎం .మురుగేశన్, హెచ్.ఎం.,ఉర్దూ స్కూల్ హెచ్.ఎం జబినా సుల్తానా, సహితవిద్యాఉపాధ్యాయులుసింధూజ,రేఖ,ముస్లింసోదరులుపి.ఎం.షాజహాన్‌ఖాన్,ఖాదర్‌షరీఫ్, ఇమ్రాన్, అబ్బాస్,పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

విశాలాంధ్ర - పెనుమూరు: మండలంలోని కల్వకుంట పంచాయతీ పూనేపల్లి గ్రామంలోనూ ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేసినట్టు పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఉన్నటువంటి పిల్లలకు అందరికీ యూనిఫామ్ పుస్తకాలు బ్యాగులు మొదలగు వాటిని పంచి పెట్టినట్టు తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు గౌరవ ముఖ్యమంత్రి వాళ్ళు నారా చంద్రబాబు నాయుడుకి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి. కృతజ్ఞతలు తెలుపుతూ తమ యొక్క సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు.

బోయకొండ గంగమ్మ కు మాంగళ్యాన్ని సమర్పించిన భక్తుడు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని గోసేవ కురప్పల్లికి చెందిన నాగేశ్వర్ రావు,వెంకట రమణమ్మ కుటుంబ సభ్యులు బోయకొండ గంగమ్మకు శుక్రవారం సుమారు మూడున్నర గ్రాము మంగళసూత్రం సమర్పించి మొక్కులు సమర్పించారు .ఈ మంగళసూత్రాన్ని భక్తులు ఈ.ఓ మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో బంగారు మాంగల్యం సమర్పించారు.

ఘనంగా రెవెన్యూదినోత్సవం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా రెవెన్యూ డే దినోత్సవాన్ని తాసిల్దార్ కార్యాలయం తహసిల్దార్ శ్రీదేవి ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది నిర్వహించారు. కార్యాలయానికి మామిడి తోరణాలు రంగు కాగితాలు తో అలంకరించారు. ఒక పండుగ వాతావరణం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.ఐ మించల నల్లయ్య మాట్లాడుతూ మండల ప్రజలకు, రైతులకు, భూ సమస్యల పరిష్కారానికి, విద్యార్థులకు కుల ధృవపత్రాలు అందించడానికి. రెవెన్యూ సేవలు ఉత్తమమైనవి మొదటి సారిగా రెవెన్యూ దినోత్సవాన్ని సంతోషంగా ఉంద న్నారు. ప్రజాస్వామ్యంలో రెవిన్యూ శాఖ అత్యంత కీలకమైనద న్నారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే కీలకమైనది రెవెన్యూశాఖ అలాగే దేశంలో ఎన్నికలు నిర్వహిచాలంటే కీలక పాత్ర పోషిం చేది ఒక్క రెవెన్యూశాఖేనన్నారు. సమాజంలో అన్ని రంగాల్లో కీలకమైనది ఒక రెవెన్యూ శాఖ మాత్రమే అని చెప్పుకొచ్చారు. బ్రిటిష్ పాలన కాలంలోనే రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వానికి బ్రిటిష్ కాలం నుంచి వారధిగా రెవిన్యూ శాఖ పనిచేస్తుందని కొనియాడారు రెవెన్యూ ఉద్యోగులు బాధ్యతలపై ప్రత్యేకంగా అవగాహన కలిగి ఉండాలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. వచ్చిన ప్రజలకు రెవిన్యూ సేవలందించారు.

యోగాంధ్ర విజయవంతం చేద్దాం

రెండవ ఎం ఈ ఓ ఆవల ముని సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - బుచ్చినా యుడు కండ్రిగ: జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కె.రమణయ్య ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిం చారు. పాఠశాల విద్యార్థులచే ప్రత్యేకంగా యోగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతీయ యోగాంధ్ర కార్యక్రమం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టితో విజయవంతం చేయుటకు నెలరోజులపాటు అహర్నిశలు కృషి చేశారు. ఇందులో భాగమే 21 తేదీ జరుగు యోగాంధ్ర కార్యక్రమం ప్రతి ఒక్కరం విజయవంతం చేయుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పెంచిన పని గంటలు తగ్గించాలి: కార్మిక సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన గంటలను వెంటనే తగ్గించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నేతలు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సీఐటీయూ నేతలు మాట్లాడుతూ... కార్మికుల పని గంటలు పది గంటలకు పెంచడం బాధాకరమన్నారు. ఈ నిర్ణయాన్ని తమ సంఘాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదన్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని వారు గుర్తు చేశారు. ఎనిమిది గంటల పని విధానం అనేది శాస్త్రీయమైంద న్నారు. ఈ విధానంపై ప్రభుత్వం పునరాలోచిం చాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వారు ఆరోపించారు. అదనపు గంటలు కూడా పని చేయవచ్చని... మహిళలు కూడా రాత్రులు డ్యూటీలో కూడా చేయవచ్చని నిర్ణయాలు చేయడమంటే కార్మికులను వెట్టి చాకిరి చేయించుకునే విధానానికి నెట్టివేయడమే నన్నారు. ఏపీ ప్రభుత్వం బానిస వ్యవస్థను మళ్లీ ప్రోత్సహిస్తోందన్నారు. పెంచిన పని గంటలు తగ్గించే వరకు తమ యూనియన్ల ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త జీవో వలన కార్మికులు, ఉద్యోగులు అభద్రతాభా వంలోకి నెట్టబడ్డారన్నారు. లేబర్ కోడ్ లాంటి నూతన చట్టాల వల్ల కనీస వేతనాలు, యూనియన్ లో పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు కనుమరుగు అవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు కత్తి రవి, తొండు మల్లిఖార్జున, రోడ్డ గోపి, మురళి, అయ్యప్ప, దిలీప్ గిరిబాబు, దయాకర్, సీఐటీ యూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, కొప్పల గురునాథం,వెంకటేష్,పి. ఈశ్వరయ్య,కుమార్తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్ నిరంతర ప్రజాసేవకుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ నిరంతర ప్రజా సేవకుడు అని జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి అన్నారు. పవన్‌కల్యాణ్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి కావడంతోపట్టణలలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. దేశ రచిత్రలో ఏ నాయకులు చేయని విధంగా రూ.9.6కోట్లను ప్రజల కోసం ఇచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను నేరుగా పంచాయతీలకు అందించి అవినీతికి తావులేకుండా పంచాయతీరాజ్ మంత్రిగా తన బాధ్యతలను నిర్వహిస్తున్నారన్నారు. అటవీశాఖ మంత్రిగా రాష్ట్రంలో ఏనుగల నుంచి నష్టం కలగకూడదనే ఉద్దేశ్యంతో కర్ణాటక ప్రభుత్వాన్ని ఒప్పించి కుంకి ఏనుగులను మన రాష్ట్రానికి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పవన్ పాలన ఆ శాఖకే వన్నె తెచ్చెలా ఉందన్నారు. తన సుపరిపాలనతో అందరికి ఆదర్శంగా నిలస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో గరికపాటి చంద్రశేఖర్, చిరంజీవి, డిల్లీబాబు, పగడాల ప్రతాప్, బద్రి, వేణు, వీర మహిళ కవిత, పేట చంద్రశేఖర్, చిరంజీవి, తేజ, లక్ష్మణ్, ప్రదీప్‌కుమార్, మహేష్, మునిచంద్ర, మునికుమర్, రమేష్‌బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తడ ఐటిఐలో జాబ్ మేళా

- 85 మందికి ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర- తడ : మండల కేంద్రమైన తడలోని పారిశ్రామిక శిక్షణా సంస్థ ఐటిఐ లో శుక్రవారం నిర్వహించిన (జాబ్ మేళా) క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో 85 మంది విద్యార్థులకు వివిధ పరిశ్రమలకు ఎంపికయ్యారు. తడ, శ్రీ సిటీ ,మాంబట్టు పారి శ్రామిక వాడలోని పలు పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించగా ఉద్యోగ అవకాశాల కోసం 96 మంది విద్యార్థులు పాల్గొనగా 85 మంది విద్యార్థులు పలు పరిశ్రమలలో ఎంపికయ్యినట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ దేవదానం పేర్కొన్నారు.

యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 'యువత పోరు' పోస్టర్‌ను ఆవిష్కరించారు.పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో, జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి,తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.జూన్ 23న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరుద్యోగ భృతి, ఉద్యోగ, ఉపాధి అంశాలపై నిరసన చేపట్టి, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేలా వినతిపత్రం సమర్పించనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉదయ్ వంశీ, నగర యువజన విభాగం అధ్యక్షుడు దినేష్ రాయల్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఓబుల్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లం రవి, కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి తిరుమల రెడ్డి, యువజన విభాగం ప్రధాన

నేడు అంతర్జాతీయ యోగా డే విజయవంతం చేద్దాం

- ఎంపిడిఓ పురుషోత్తం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండల పరిషత్ కార్యాలయంలో నేడు నిర్వహించబోవు యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ పురుషోత్తం పిలుపునిచ్చారు.మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్బంగా ఎంపీడీఓ పురుషోత్తం మట్లాడుతూ ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ముందుగా నిర్ణయించిన 9 వేదికలలో గ్రామస్థాయి యోగాంధ్ర శిక్షకులు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక కార్యక్రమం నిర్వహించాల్సిందిగా ఆధేశించడమైనది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, అంగన్‌వాడీ సిబ్బం ది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం లు, వైద్య సిబ్బంది, ఎస్‌హెచ్‌జి సభ్యులు, ఉపాధ్యాయులు, పిఇటి లు, యువత, విద్యార్థులు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు, పౌరులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో వెలుగు ఏపీఎం పరశురామిరెడ్డి, మండల వ్యవసా య అధికారిణి వనిత, ఇతర మండల స్థాయి అధికా రులు, ఫిజికల్ డైరెక్టర్లు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

జగన్ చీకటి పాలనను రాష్ట్ర ప్రజలు విస్మరించినా బుద్ధిరాలేదు!

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని బిజెపి కార్యాలయం నందు బిజెపి నాయకులు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు బి.నరసింహులు డాక్టర్ హయుబ్ ఖాన్ మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలోజగన్ పాలన చీకటి మాయమైంది అన్నారు గత ఐదేళ్లు అరాచక పాలన సాగిస్తూ ప్రజలను గాలికి వదిలేస్తూ ఇచ్చిన హామీలను గాలికి వదిలేస్తూ పాలన సాగించి లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చి తన జేబులు నింపుకోవడం జరిగిందన్నారు గతప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ క్రిమినల్ కేసులు పెట్టి వారందరినీ జైలుకు పంపించిన ఘన చరిత్ర కలిగిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు అలాంటి నాయకుడు రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనను చూసి ఓర్వలేక మీడియా ముందుకు వస్తూ అవాకులు చవాకులు పేలుతూ సినిమా డైలాగులు చెబుతూ నరికేస్తాం పొడి చేస్తామంటూ పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారన్నారు ఒక మాజీ సీఎం గా ఉండి సభ్య సమాజం తలదించుకునే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు 2024లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేసిన ఎలాంటి బుద్ధి రాలేదన్నారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజల్లో ఇంకా చులకన అవుతూ పూర్తిగా రాష్ట్రంలో వైసిపి పార్టీ తుడిచిపోవడం జరుగుతున్నదన్నారు రాష్ట్ర ప్రజలకు అవసరమైన సూచనలు ప్రభుత్వానికి చేయలేని దద్దమ్మ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించి ప్రజాభిమానం పొందిందన్నారు అందులో భాగంగానే పోలవరం పనులు వేగవంతం చేయడం రాజధాని పనులు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు హంద్రీనీవా కాలువ పనులు పరుగులు తీయడం ఇంతే కాకుండా ఎన్నికల సమయంలో కూటం ప్రభుత్వ ఇచ్చిన హామీలను ఒకోటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదన్నారు ఇలాంటి ప్రభుత్వంపై కుక్కలు మొరిగినట్లు ఇష్టం వచ్చినట్లు అవాకులు చవాకులు పేలుతూ ప్రజల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చులకన కావడం జరుగుతున్నది అన్నారు ఇప్పటికైనా కుళ్లు కుతంత్రాలు మాని తప్పుడు మాటలు మాట్లాడడం మాని విలువైన సూచనలు ప్రభుత్వాన్నికి చేయాలని హితవు పలుకుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగరాజు శంకర్ అమర నారాయణ పవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రవి రాయల్ ఆధ్వర్యంలో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి కోల ఆనంద్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భేరివారి మండపం వద్ద రవిరాయల్ ఆధ్వర్యంలో పేదకలు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడతూ నియోజకవర్గంలో ప్రజలకు, కార్యకర్తలు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి అండగా నిలచే స్వభావం కోలా ఆనంద్‌ది అన్నారు. సుమారు 250మందికి అన్నదానం చేశారు. కోలా ఆనంద్‌కు శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి రాయల్ మిత్రబృందం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రసాద్ చేయూత

విశాలాంధ్ర-వెదురుకుప్పం:మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ షికారి కాలనీ లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పచ్చికాపల్లం కు చెందిన శ్రీలక్ష్మి బ్రాంచెస్ అధినేత ప్రసాద్ విద్యా సామాగ్రి ని శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుమారు 45 మంది విద్యార్థులకు ఒక సంవత్సరానికి సరిపడ్డ విద్యా సామాగ్రి ని 13000/- రూపాయల నిధులు తో పుస్తక సామగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు శ్రీ లక్ష్మి బ్రాంచెస్ అధినేత ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

కేసు కొట్టివేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి న్యాయమూర్తి జోరే పల్లి కృష్ణప్రియ శుక్రవారం ఓ కేసు కొట్టివేసినట్లు ప్రముఖ క్రిమినల్ న్యాయవాది సాయిరాం విప్పరపల్లి తెలిపారు. ఆయ న కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. 2017 లో శ్రీకాళహస్తి పట్టణ శివారులోని బసవయ్యపాళెం సమీపంలో ఓ ద్విచక్ర వాహన దారుని ఓ మినీ లారీ ఢీ కొనడంతో సదరు వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటనకు బాధ్యుడు అంటూ క్రిష్ణ మిశ్ర అనే వ్యక్తిని శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఇతనిపై 304-ఏ, 338 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి న్యాయ స్థానంలో హాజరు పరిచారు. నిందితుడు కృష్ణమిశ్ర తరపున క్రిమినల్ న్యాయవాది సాయిరాం విప్ప రపల్లి వాదించారు. ఈయన వాదనతో న్యాయమూర్తి జోరేపల్లె కృష్ణప్రియ ఏకీభవించి కేసు కొట్టివేశారు. కాగా కేసు వాదించిన సాయిరాం విప్పరపల్లిని పలువురు అభినం దించారు. నిందితుడు, ఆయన కుటుంబ సభ్యులు అతనికి కృతజ్ఞతలు

పని గంటల పెంపుపై కార్మికవర్గ కన్నెర్ర

- పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర – పుత్తూరు : తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల, కార్మికుల పని గంటల పెంపుపై కార్మికవర్గం కన్నెర్ర చేసింది. పనిగంటల పెంపును నిరసిస్తూ శుక్రవారం ఉదయం స్థానిక పుత్తూరు అంబేద్కర్ విగ్రహం ఎదుట సిఐటియు ,ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి వి. కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏఐటియుసి పుత్తూరు పట్టణ కార్యదర్శి కే.గోపి మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు ఇకనుంచి 10 గంటల పని చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయటాన్ని ఖండించారు. రాష్ట్రస్థాయి కార్మిక సంఘాల నేతలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు చేయడం సరైనది కాదని దుయ్యబట్టారు.కార్మికవర్గం పోరాట ఫలితంగా సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని కాదని నేడు 10 గంటల విధానాన్ని అమలుచేయాలని చూస్తున్న ప్రభుత్వానికి కార్మికవర్గం పట్ల ఏమాత్రం శ్రద్ధ వహిస్తోందో అర్థమవుతుందని అన్నారు. కార్పొరేట్ వర్గాల సేవల్లో తనమునకలైన రాష్ట్ర ప్రభుత్వం, కార్మికుల శ్రమను వారికి దోచి పెట్టేందుకు, వారికి లాభాలు అర్జించి పెట్టేందుకు కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పురుషోత్తం వెంకటేష్ సతీష్ కంద స్వామి ఏఐటీయూసీ కృష్ణారెడ్డి, సెల్వ రాజా చారి, మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పనిగంటల పెంపుపట్ల నిరసన

రేణిగుంటలో: తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల, కార్మికుల పని గంటల పెంపుపై కార్మికవర్గం కన్నెర్ర చేసింది. పనిగంటల పెంపును నిరసిస్తూ శుక్రవారం ఉదయం స్థానిక రేణిగుంట ఎం ఆర్ ఓ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, సి ఐ టి యు ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి వి. కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ వైయస్. మణి మరియు సిఐటియు హరిలు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు ఇకనుంచి 10 గంటల పని చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయటాన్ని ఖండించారు. రాష్ట్రస్థాయి కార్మిక సంఘాల నేతలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు చేయడం సరైనది కాదని దుయ్యబట్టారు.కార్మికవర్గం పోరాట ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాదని నేడు 10 గంటల విధానాన్ని అమలుచేయాలని చూస్తున్న ప్రభుత్వానికి కార్మికవర్గం పట్ల ఏమాత్రం శ్రద్ధ వహిస్తోందో అర్థమవుతుందని అన్నారు. కార్పొరేట్ వర్గాల సేవల్లో తనమునకలైన రాష్ట్ర ప్రభుత్వం, కార్మికుల శ్రమను వారికి దోచి పెట్టేందుకు, వారికి లాభాలు అర్జించి పెట్టేందుకు కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మురళి ,భాను ,రవీంద్రా ,గురవయ్య ,శివగామి, రమణ, మణికంఠ,సెల్వా, ఈశ్వరి, అమ్మ దీప రంగయ్య కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యోగాభ్యసనాన్ని విద్యలో అంతర్భాగం చేయాలి: హెచ్.ఎం నాథమునీ రెడ్డి

విశాలాంధ్ర – కార్వేటినగరం: భారతీయ సనాతన ధర్మం లోని యోగాభ్యసనాన్ని జాతీయవిద్యలో అంతర్భాగం చేయాలని డి.ఎం.పురం ఉన్నత పాఠశాల హెచ్.ఎం నాదముని రెడ్డి పేర్కొన్నారు.స్థానిక డి.ఎం.పురం ఉన్నత పాఠశాలలో వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కొరకు విద్యార్థులతో శుక్రవారం ప్రత్యేక ఆసనాల అభ్యసన నిర్వహించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా శుక్రవారం చేపడుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో విద్యార్థులు, గ్రామస్థులు అందరూ పాల్గొని ప్రపంచ రికార్డుకు చేయుతనివ్వాలని పిలుపునిచ్చారు. ఖేల్ ఇండియా పోటీల్లోనూ మరియు ఈ ఏడాది జరిగే అన్ని భారత జాతీయ క్రీడాపోటీల్లో యోగక్రీడలను చేర్చి నిర్వహించడం హర్షణీయమని యోగాభ్యాసము ప్రాముఖ్యత విద్యార్థులకు హెచ్.ఎం వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి,మాలతి, కళైవాణి, సుమతి,రాములు, రాము, రంజిత్ కుమార్,పి.డి కిషోర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సుగుప్పల్లి సుధాకర్ రెడ్డికి టేస్ట్ ఆఫ్ ఇండియా అవార్డు

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : సూళ్లూరుపేట మండలం సుగ్గుపల్లి గ్రామానికి చెందిన యాకసిరి సుధాకర్ రెడ్డి ఆయన కుమార్తె రీతు రెడ్డి కర్ణాటక కు చెందిన ప్రముఖ ఎనీఎస్ గ్రూప్ సంస్థ అందించే టేస్ట్ ఆఫ్ ఇండియా అవార్డును అందుకున్నారు. సుగ్గుపల్లి గ్రామం లో పాఠశాల అభివృద్ధి కి తనవంతు చేయూత అందించి ఎన్నో సేవా కార్యక్రమాలను చేసే సుధాకర్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా బెంగుళూరు ఉంటూ శివ సాయి క్యాటరింగ్ సంస్థ పెట్టి రుచికరమైన ఆంధ్ర వంటకాలు అందించడం లో ప్రత్యేక స్థానం సంపాదించారు, సుధాకర్ రెడ్డి ఆయన కుమార్తె రీతు రెడ్డి సంయుక్తముగా నడిపిస్తున్న క్యాటరింగ్ సంస్థ ద్వారా అందుచే రుచికరమైన వంటకాలను గుర్తించి వారికి టెస్ట్ అఫ్ ఇండియా అవార్డును ప్రముఖ చెఫ్ సంజీవ్ కపూర్ చేతులు మీదుగా అందించడం జరిగింది, ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన

పండుగలా కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ జన్మదిన వేడుకలను నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. మొదటగా కోలా ఆనంద్ శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకు న్నారు. ఇక వాడవాడలా వేలాదిగా పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తరలి వచ్చారు. ఆయనను గనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పలువురు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కోలా ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలన అద్భుతంగా ఉందన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబునా యుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, తుడా చైనర్మన్ డాలర్స్‌దివాకర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు రవి రాయల్ ఆధ్వర్యంలో పట్టణంలోని భేరివారి మండపం వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కోలా ఆనంద్ నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి అండగా నిలుస్తున్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకో వాలన్నారు. ఇక పాతబస్టాండు వద్ద వ్యాపారస్థులు సలీం, లాల్‌బాషా మిత్ర బృందం ఆధ్వర్యంలో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్‌నా యకుడు గరికపాటి

నారా భువనేశ్వరి ఒక నిశ్శబ్దవిప్లవం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నా భువనేశ్వరి ఒక నిశబ్ద విప్లవమని మహిళా జాతికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేస్‌రావు అన్నారు. శుక్రవారం నారా భువన్శేరి జన్మదినం పురస్కరించుకుని జయరామరావువీధిలోని శీతాలాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా వేలకుటుంబాల్లో వెలుగులు నింపుతూ ఆర్తులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఆమె లాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఆయన పేరున అమ్మారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దశరథాచారి, మునిరాజాయాదవ్, కోట చంద్రశేఖర్, భాస్కర్, మురళీకృష్ణ, శేఖర్, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరు పేట: దేశవ్యాప్తంగా జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని, సూళ్లూరుపేట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మార్వో నరసింహారావు ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి, అంద రికీ పంచిపెట్టారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు.రెవెన్యూ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ నరసింహారావు చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ.రెవెన్యూ దినోత్సవ సంబరాల్లో భాగంగా, పదవీ విర మణ చేసిన వీఆర్వోలకు, తాసిల్దార్ నరసింహారావు చేతుల మీదుగా సత్కారం అందజేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర–చిల్లకూరు: మండలపరిదిలోని తీపనూరు గ్రామ సమీపంలో రైల్వే పట్టాల సమీపంలో షుమారు 50 సంవత్సరాల వయసు కలిగిన పురుషుని శవం గుర్తించడం జరిగింది అని ఎస్ ఐ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. వివరాలు తెలియదని , సదరు వ్యక్తిని యెవరైనా గుర్తించన యెడల తక్షణమే ఎస్ఐ ఫోను నంబరు 94407 96347 కు గానీ లేక చిల్లకూరు పోలీసు స్టేషన్ రైటర్ కస్తూరయ్య నంబరు 63025 91915 కు అయినా సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

అంగన్వాడి టీచర్స్, హెల్పర్లకు

సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలి

- ప్రథమ మహాసభలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి వాణిశ్రీ

విశాలాంధ్ర–సత్యవేడు: అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్కు చెల్లిస్తున్న గౌరవ వేతనాలకు సంబంధం లేకుండా వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి వాణిశ్రీ కోరారు. శుక్రవారం అంగన్వాడీ సిఐటియు యూనియన్ అధ్యక్షులు పద్మ లీల అధ్యక్షతన,సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో అంగన్వాడి సత్యవేడు ప్రాజెక్టు ప్రథమ మహాసభలు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వాణిశ్రీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో అమలవుతున్న యాప్లకు సంబంధించి ఓటిపి విధానాన్ని రద్దు చేయాలన్నారు. దీంతోపాటు ఫోటో క్యాప్చర్ హాజరు విధానాన్ని కూడా ఎత్తివేయాలన్నారు.పలుచోట్ల నెట్వర్క్ సమస్యలు ఉన్నందు వల్ల ఫోటో క్యాప్చర్ హాజరు అంగన్వాడీలకు ఇబ్బందికరంగా మారింది అన్నారు.అంగన్వాడీ టీచర్స్ కు గతంలో వచ్చిన మొబైల్ ఫోన్ దెబ్బతిన్నందువల్ల వాటి స్థానంలో ట్యాబులు పంపిణీ చేయాలని కోరారు. తదనంతరం సత్యవేడు ప్రాజెక్టుకు సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి సిఐటియు యూనియన్ అధ్యక్షులుగా శాంతి,కార్యదర్శిగా నిర్మల,సత్యవేడు సెక్టార్కు కమిటీ సభ్యులుగా భువన,ఝాన్సీ, కాంతమ్మ,ఇరుగులం సెక్టార్కు ఇందిర,వరదయ్యపాలెం సెక్టార్కు శారద,అనూష వందన,మంజుల, జోష్నాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షురాలు పద్మలీల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ కార్మికుల 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచి ఆమోదం తెలపడం పట్ల తీవ్రంగా వ్యతిరేకించాలని ఆమె స్పష్టం చేశారు. వెంటనే 10 గంటల పని విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ట్రెజరర్ రాజేశ్వరి,ప్రాజెక్ట్

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాల మొండివైఖరి నశించాలి

కార్మికుల పని గంటల పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి : ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర –చిత్తూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు పై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చిత్తూరు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ నగర కార్య దర్శి దాసరి చంద్ర మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. 8 గంటల పని విధానం అనేది శాస్త్రీయమైన ఆలోచన విధానమని ప్రభుత్వం పునరాలోచిం చాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకి 24 గంటల్లో 8 గంటల పని, 8 గంటల కుటుంబ సేవలు, 8 గంటల నిద్ర అనేది ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించిన విజయమని ప్రభుత్వం గుర్తించాలని హితవు పలికారు. కార్మిక వర్గం ప్రాణాలర్పించి సాధించుకున్న చట్టాలను బడ కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేయడానికి ప్రభుత్వాలు తహతహలాడు తున్నదని తీవ్రంగా విమర్శించారు బడా కార్పొరేట్ సేవల్లో రాష్ట్ర ప్రభుత్వం, కార్మికుల శ్రమను వారికి దోచి పెట్టేందుకు, వారికి లాభాలు అర్జించి పెట్టేందుకే 10 గంటల పని విధాన విధానాన్ని కొనసాగించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, కుదించిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర లోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని జూలై 9 వ తేదీ జరగనున్న కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు నిరసన అనంతరం అర్బన్ తాసిల్దార్ కు ఏఐటీయూసీ నాయక త్వం వినతి పత్రం సమర్పించారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రమాదేవి, ఏఐటియుసి నాయకులు వీ.సీ.గోపీనాథ్, కే.మణి, ఎం.విజయ్ కుమార్, వి. దామోదరం,పి. రఘు, హెచ్.బాలాజీ రావు, మణికంఠ, రాజారామ్,కృష్ణ,లతా రెడ్డి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్‌ని కలిసిన బి.ఆర్. గిరీష్‌యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : బుచ్చినాయుడు కండ్రిగ మాజీ ఎంపీపీ, ఎక్స్ స్టేట్ బీసీ సెక్రెటరీ బట్ట రమేష్ యాదవ్ తనయుడు బి.ఆర్. గిరీష్ యాదవ్ తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్, తుడ వైస్ చైర్మన్ శుభంబన్సల్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గిరీష్ యాదవ్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపమని బిఎన్ కండ్రిగ మండలంలో పలు అభివృద్ధి పనులు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని తెలిపారని అన్నారు.

సివిల్ సప్లై హమాలీల మహాసభ

విశాలాంధ్ర-చిల్లకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ కార్మికుల మహాసభ శుక్రవారం వరగలి అడ్డరోడ్డు సమీపంలో, సివిల్ సప్లై బియ్యం గోదాముల సముదాయం వద్ద సీనియర్ సిపిఐ నాయకులు చీపినేటి ప్రభాకర్ ముఖ్య అతిథిగా నిర్వహించారు. గూడూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి శశికుమార్, మండల కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నారాయణలు మాట్లా డారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ ద్రుష్టి కి తీసుకుని రావాలని కోరారు. హమాలీల నాయకులు, కార్యదర్శి కే. రవీంద్ర, డబ్బు మస్తానయ్య , జోగి నాగేంద్ర, అరవ రాఘవేంద్రరావు, అరవ సురేష్, పంజాం వెంకటేష్, గుండాల వెంకటరమణ , గాలి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గూడూరు వైజెపి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - గూడూరు : లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ 2025ు 2026 సంవత్సరమునకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది .అధ్యక్షుడు గా సుధాకర్, సెక్రెటరీ మురళీకృష్ణ , ట్రెజరర్ గోపీనాథ్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుంచి నూతన సభ్యులు సేవ చేసే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ సంవత్సరం క్లబ్ అధ్యక్షులు మనోజ్ పేద ప్రజలకు , కుట్టు శిక్షణకు తన వంతు సహాయ సహకారాలు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ జోన్ చైర్మన్ మురళి నాయుడు, గురునాథం , స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై పద్మావతి దేవి విహారం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కటాక్షించారు. శుక్రవారంలో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి ఉద్యానవనంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు తిరుచ్చి పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, విఐ రాము ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు, అర్చకులు బాబుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్ప్రవర్తనగా మెలిగి మెరుగైన సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తహసిల్దార్ కే.వెంకటరమణ అన్నారు.శుక్రవారం రెవెన్యూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం తహసిల్దార్ కార్యాలయం నందు రెవెన్యూ సిబ్బంది పండుగ వాతావరణంలో రెవెన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రామచంద్రపురం మండలంలో తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి 475 రైతుల వ్యక్తిగత భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూహక్కు పత్రాలను (పట్టాదార్ పాస్ బుక్) అందజేశామన్నారు.అలాగే 175 ప్రజా సమస్యలను రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన చేసి సున్నితంగా పరిష్కరించమని తెలిపారు.మండలంలోని చెరువు కాడ ఇండ్లకు రహదారి ఏర్పాటు,కే కే వి పురంలో ప్రజల నివాస స్థలాలకు ఇంటి పట్టాలు, గంగిరెడ్డిపల్లి హరిజనవాడ గ్రామస్తులకు 40 సంవత్సరాల భూ సమస్యను పరిష్కరించామని ఆయన చెప్పారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ అధికారులు కీలక పాత్ర పోషించి, ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజా సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలతో అధికారులు కూర్చోబెట్టి సమస్యను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలలో ఆయా శాఖలకు సంబంధించిన సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి,రెవెన్యూ శాఖలో 108 సబ్జెక్టులు ఉంటాయి వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని, నిస్వార్థంతో,నిజాయితీగా పని చేయాలన్నారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులను 95% పరిష్కరించామని తెలిపారు.రెటటవెన్యూ డే సందర్భంగా ప్రజలకు వివిధ రకాల ధ్రువపత్రాలను మంజూరు చేసి పంపిణీ చేశారు.అనంతరం మండలంలో రెవెన్యూ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన గ్రామ రెవెన్యూ అధికారులు నారాయణస్వామిపిళ్ళై, భక్తవత్సలంపిళ్ళై దుశ్శాలువలు,గజ పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.రెవెన్యూ డే సందర్భంగా భారీ కేక్ కట్ చేసి రెవెన్యూ సిబ్బంది సంబరాలు చేసుకున్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని రెవెన్యూ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిటి అమృత,ఆర్ఐ లక్ష్మీనారాయణ,వీఆర్వోలు రాజశేఖర్, శ్రీను, నరసింహులు, బాబు, గుణ భూషణ్ నాయుడు, వెంకటరమణ, ఝాన్సీ రాణి, మల్లికార్జున్ రెడ్డి, ప్రదీప్ నాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ రమాదేవి, వీఆర్ఏలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

వైష్ణవి దేవికి పంచామృతాభిషేకం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలం పుదిపట్ల లో వెలసిఉన్న స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం ఉదయాన్నే ఆలయ హోమీ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం రంగురంగుల పూల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ వినోద్ కుమార్ తీర్థప్రసాదాలు అందజేశారు. పి ఎల్ కొత్తూరు గ్రామానికి చెందిన ఎర్రం రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష,కార్యదర్శులకు పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని దిగువ పల్లి పంచాయతీ నందు గ్రామ కమిటి అధ్యక్ష కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికీ ముక్య అతిధు లుగా నియోజకవర్గ పరిశీలకులు దేవి రెడ్డి శ్రీనివాస్, మండలం తెలుగు దేశం అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి విచ్చేసారు. నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరము కొత్తగా ఎన్నుకోబడిన గ్రామా కమిటీ అధ్యక్షులను మరియు కమిటీ సభ్యులను సత్కరించి వారికి దిశ, నిర్దేశం చేసి పార్టీ బలోపేతానికి క్రుషి చేసేవిధంగా సలాహేలు సూచనలు తెలియజేసారు.

ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టీడీపీ శ్రేణులకు పంచి పెట్టారు. నారా భువనేశ్వరి ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, మునిరాజా యాదవ్, జిలానీ, అస్మత్, ఆర్ముగం, రామచంద్రయ్య, భాస్కర్ గౌడ్, రేణుకదేవి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలవంతపు విలీనాన్ని ఆపండి

– ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: జిల్లా యంత్రాంగం మొత్తం తల్లిదండ్రుల కమిటీ, గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకోకుండా బలవంతంగా గుడ్డిగా పాఠశాలల విలీన ప్రక్రియ చేపట్టడం దుర్మార్గం అని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు రామచంద్రాపురం మండలం లోని పీవీ పురం ఎంపీపీ పాఠశాల ను సందర్శించి పిల్లలు,తల్లిదండ్రులతో కలిసి 'మ మా ఊరి బడి – మాకు కావాలి ', లోకేష్ అంకుల్ మా పాఠశాల ను కాపాడండి ', మా ఊరి బడిని మూసివేయొద్దు అని చిన్నారులు పలకలు పై రాసుకొని ఆందోళన చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతు పీవీ పురం ప్రాథమిక పాఠశాల లో 40మంది విద్యార్థులు ఉన్నారని పక్కన ఉన్న బలిజ పల్లి లోని మోడల్ పాఠశాల లో 20 మంది ఉన్న పాఠశాల లోకి 1.5 కిలోమీటర్ల దూరం మార్చడం తో తల్లితండ్రులు ఏమాత్రం ఒప్పుకోకుండా మా పిల్లలను అంత దూరం పంపించలేం అని బడికి దూరం చేసే విధానం మంచి పద్ధతి కాదన్నారు. విద్యా శాఖ అధికారుల ఆతృత వల్ల అనేక ప్రభుత పాఠశాలలో విద్యార్థుల డ్రాప్ అవుట్ సంఖ్య పెరిగే ప్రమాదం పొంచి ఉందని వారు అన్నారు.సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం లోనే ఈ పరిస్థితులు నెలకొని ఉన్నాయని మిగిత రాష్ట్ర వ్యాప్తంగా ఎలా ఉందొ అర్థం అవుతుంది అని వారు అన్నారు.ఇప్పటి కైనా జిల్లా యంత్రాంగం హడావుడి లేకుండ పాఠశాల విలీన పక్రియ ఆపేయాలని, ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని, విద్యార్థులను బడికి దగ్గర చేయాలనీ,దూరం కాదన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన

విశాలాంధ్రు- సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణం లోని జిఎన్టి రోడ్ లో ప్రభుత్వ జూని యర్ కళాశాల ఎదురుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ప్రతిష్ట చేయడానికి శుక్రవారం భూమి పూజ చేశారు, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతుల తో పాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ప్రతిష్ట కు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్,కార్యదర్శి కిషోర్ ,రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చవ మాధవనాయుడు ,టిడిపి నేతలు మేడా సాయి ,కట్టబోయిన వెంకటేష్ యాదవ్,బొమ్మన శ్రీధర్, వాకిచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో కొత్త తహసిల్దార్‌గా శ్రీనివాసులు

విశాలాంధ్ర -గుడిపాల: గుడిపాల మండలానికి కొత్త తహసిల్దార్‌గా నియమితులైన శ్రీనివాసులు శుక్రవారం తమ పదవిని అధికారికంగా స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ ఇన్చార్జ్ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జయంతి బదిలీ కావడంతో, తిరుపతిలో పదోన్నతి పొందిన శ్రీనివాసులు గుడిపాలకు బదిలీపై వచ్చారు. తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పలువురు ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, "మండలంలోని రెవెన్యూ సమస్యలపై త్వరితగతిన స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. ప్రజలతో సమన్వయంతో పనిచేస్తూ, పాలనను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

ప్రజా సేవకుడు కోలా ఆనంద్ : రాయదుర్గం యశ్వంత్ రాయల్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజా సేవకుడు కోలా ఆనంద్ అని రాయదుర్గం యశ్వంత్ అన్నారు. పట్టణంలోని కొండమిట్ట ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ జన్మదిన వేడుకలను యశ్వంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కేక్ కట్ చేసి నాయ కులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పేదలకు పెద్ద ఎత్తున అన్నదానంచేశారు. ఈ కార్యక్రమలో భార్గవ్, దిలీప్, పునీత్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాస్‌కు పరామర్శ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం విశాఖపట్ట ణంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పల్లా శ్రీనివాస్‌ను పరామర్శించారు. పల్లా సింహాచలం చిత్రపటానికి నివాళులు అర్పించారు.

కేవీపురం దళితులకు న్యాయం చేయాలి

సీపీఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర – పుత్తూరు : విజయపురం మండలంలోని కె.వి.పురం దళితవాడలో విజయపురం మండల నాయకులు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన గత నెల సచివాలయ దగ్గర నిరసన దీక్ష సందర్భంగా కె.వి.పురం దళిత వాడు ఇంటి స్థలాల్లో నెలలో పరిష్కరిస్తామని చెప్పి పరిష్కారం ఎందుకు చెప్పలేదని ఈరోజు తాసిల్దార్ నీలతీయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్వేనెంబర్ 183 నందు సుమారు 78 మందికి ఇంటి పట్టాలు జగనన్న కాలనీ పేరు పైన ఇవ్వడం జరిగింది. పట్టాలు ఇచ్చారు కానీ ఇంటి స్థలాలు చూపించడంలో రెవెన్యూ అధికారులు మరిచిపోయారు. దీనిపైన గత కొన్ని నెలలుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో పోరాటం చేయడం జరిగింది. కానీ రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఇంటి పట్టాలను మీరే అన్ని పట్టాలన్న రిజిస్ట్రేషన్ చేసి కూడా ఇవ్వడం జరిగింది . కానీ మీరు ఇచ్చిన పట్టాలకు సంబంధించి ఇంటి స్థలాలు చూపించాలని అడుగుతున్నప్పటికీ రెవిన్యూ అధికారులు ఎందుకు చూపించడం అసలు మీరు ఇచ్చిన సర్వే నెంబర్లు 183లో భూమి ఉందా లేదా భూమి ఉంటే ఎందుకు పట్టాలు ఇచ్చిన స్థలాలను చూపించలేదు రెవెన్యూ అధికారులు స్పష్టమైన కారణం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాలు చూపించడం వలన అధికారులకు ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా లేక కావాలని అధికారులు కాలయాపన చేస్తున్నారా చెప్పాల్సిన బాధ్యత విజయ పురం రెవెన్యూ అధికారులు,కావున సిపిఐ పార్టీగా ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వారికి ఇంటి స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు.అనేక పోరాటాలు చేసిన ఒక నెల రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెల పూర్తి కావస్తున్న పరిష్కరించని రెవెన్యూ అధికారులు కావున నగరి శాసనసభ్యులు ఎమ్మెల్యే గారు కూడా ఈ సమస్య పైన స్పందించి న్యాయం చేయాలని సిపిఐ పార్టీగా కోరుతున్నము ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర నియో జకవర్గ కార్యదర్శి కోదండయ్యా నాయకులు ఏసు పాదం, సుబ్రహ్మణ్యం రవి పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ డే కార్యక్రమం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండల తహసిల్దార్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రెవిన్యూ డేను నిర్వహించడం జరిగినది,మొదట జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది అనంతరం మండలానికి సంబంధించిన రికార్డులను ఆ ప్రదేశంలో ఉంచి వేదమంత్రాలతో పూజలు జరిపించడం జరిగినది. ఈ సందర్భంగా డిటి రామమూర్తి మాట్లాడుతూ అప్పటి బ్రిటిష్ వారి కాలంలోనే రెవెన్యూ రికార్డులను క్రమబద్ధీకరణం చేయడం జరిగినదని, ఆ పద్ధతి ఇన్ని సంవత్సరాలు అయినా కొనసాగుతున్నదని,ఇది ఎంతో పవిత్రమైన శాఖ అని ఈ శాఖలో పని చేయడం తమ అదృష్టమని ఈ శాఖను దైవంగా భావించి సేవ చేయాలని, తెలియని విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. అనంతరం వీఆర్వో గోపాలకృష్ణ మాట్లాడుతూ అన్ని శాఖల లాగానే ఈ శాఖ కూడా ఎంతో పవిత్రమైన శాఖ అని మనం మూడు పూటలు భోంచేస్తున్నామంటే ఈ శాఖకు మనం చేస్తున్న సేవే అని ఈ సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో అదృష్టం అని తెలిపారు అనంతరం ఎమ్మార్వో ప్రసన్నకుమార్ ప్రసంగిస్తూ రెవిన్యూ డే కార్యక్రమం ఇంత ఘనంగా జరుపుకోవడం తమకు ఆనందం కలిగిస్తున్నదని తమ తోటి అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులతో పాటు ఆర్ ఐ దామోదర్ వీఆర్వోలు రాజేష్ భరణి గురివిరెడ్డి వీఆర్ఏలు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ డే

సిబ్బంది కి సేవపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-బాలాయపల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెవెన్యూ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లో రెవెన్యూ శాఖ చిత్తశుద్ధి తో పనిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం సిబ్బందికి సేవా పత్రాలు అందజేశారు. ముందుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ శ్రీకాంత్, మండల సర్వేయర్ తారక రామా రావు, వీఆర్వో లు శ్రీనివాసులు రెడ్డి, ఆదిశేషయ్య, మోహన్, మేకల య్య, కిష్టయ్య, ఈశ్వర్ రాజు, శ్రీనివాసులు, పెంచలయ్య, కంప్యూటర్ ఆపరేటర్ మహ్మద్ రియాజ్, మల్లి గురవయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడ ఆధ్వర్యంలో యోగాంధ్ర

2 లక్షల మందితో కార్యక్రమం

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర పేరుతో యోగా కార్యక్రమం 21 జూన్ 2025 నా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ప్రజలలో ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించడానికి, శారీరక మరియు మానసిక సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయబడుతోంది. కుప్పం పట్టణంలోని ఎన్‌టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ప్రధాన కార్యక్రమం నిర్వహించబడనుంది. ఇందులో సుమారు 5,000 మందికి పైగా పాల్గొననున్నారు. ఈ యోగా కార్యక్రమం కుప్పం నియోజకవర్గంలోని దాదాపు 1000 కేంద్రాల్లో జరుగనుంది. ఈ కేంద్రాల ద్వారా సుమారు 2 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొననున్నారు అని కడ పి డి వికాస్ మర్మత్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకతగా నిలబెట్టే అంశం కడ ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రతి కేంద్రంలోని డేటాను రియల్ టైమ్ లో సేకరించి పర్యవేక్షిస్తున్నామని. 1,000 కేంద్రాల నుంచి సమాచారాన్ని సమర్థవంతంగా సమన్వయం చేయడం ద్వారా ఈ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించబడుతోంది అని కడ పి డి వికాస్ మర్మత్ తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: ఔట్సోర్సింగ్ కార్మికులకు ,తల్లికి వందనం అమలు చేయాలని వెంకటగిరి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కల్లూరు జాన్ మాట్లాడుతూ కార్మికులకు తల్లికి వందనం అమలు చేయాలి ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలు విషయం పై కార్మికులకు న్యాయం చేయాలని ప్రతి కార్మికుడికి రేషన్ కార్డు విషయంలో కూడా వారి పిల్లలను నమోదు చేసుకునేందుకు మీరు ప్రభుత్వ ఉద్యోగులు అని కార్మికులకు ఎంప్లాయిస్ ఐడి ని ప్రభుత్వ పథకాలలో నుండి తొలగించాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక సమస్యలపై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ సెక్రటరీ డక్కిలి కుమార్. నరసింహులు స్ట్రీట్ వండర్స్ టౌన్ అధ్యక్షులు. నరసింహులు మున్సిపల్ కార్మికులు కార్మికులు. డి కందప్ప నరేష్. ముని రాజా. నాగార్జున. నాగేశ్వరరావు. గిద్ద వెంకటేశ్వర్లు. సి హెచ్ చంగల్‌రాయలు తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- జిల్లాలో 5808 ప్రాంతాల్లో నిర్వహణ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో శనివారం నిర్వహించే 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండిశనివారం నాడు నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గత నెల 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు అందరి అధికారుల సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని అందుకు అధికారులను అభినందిస్తున్నానన్నారు. రేపటి రోజున జరగనున్న ప్రపంచ యోగ దినోత్సవం జిల్లాలో 5808 ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాలలో నిర్వహించే యోగ కార్యక్ర మానికి ఆ ప్రాంత సామర్థ్యాన్ని బట్టి యోగా సనాలు వేసే వారిని మొబిలైజ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వారందరికీ కూడా వెన్యూ యోగాసనాలు నిర్వహించే సమయాన్ని ముంద స్తుగానే తెలియజేయాలన్నారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత ఉదయం 10 గంటల లోపే ఆ కార్యక్రమం ఫోటోలు వీడియోలను సంబంధిత యాప్ నందు సక్రమంగా అప్లోడ్ చేయడం మరువరాదన్నారు. ఈ అంశంలో వెన్యూ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరిం చాల న్నారు. సకాలంలో డేటా ను అప్లోడ్ చేసినప్పుడే మనం నిర్వ హించిన యోగా కార్యక్రమం విజయవంతమైనట్లుగా భావిం చాలన్నారు. అన్ని ప్రాంతాల్లో తాగునీరు, స్నాక్స్,టాయిలెట్స్ తదితర కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి చోట మెడికల్ క్యాంపులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల్లో ప్రజాప్రతినిధులు విద్యార్థులు ప్రజాసంఘాలు అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ తెలిపారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.45 కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,45,39,576లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయ ంతో పాటు 39.200 గ్రాముల బంగారం, 503. 130 కిలోల వెండి, 106నోట్లు విదేశి కరెన్సీ వచ్చిం ది. గత నెల 28వ తేదీ నుంచి 23 రోజుల వ్యవ ధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసానాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. జాతీయ మహిళా కమిషను అధికారి డాక్టర్ అర్చన మంజుందార్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్, ఏపీ ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ దారా నాయక్ వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

గుజిరి వ్యాపారస్తుల ఐక్యత - సమస్యల పరిష్కారానికి ఏఐటీయుసి ఎర్రజెండా అండ

- జిల్లా ప్రథమ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ

విశాలాంధ్ర -తిరుపతి : గుజిరి వ్యాపారుల జిల్లా ప్రథమ మహాసభ అల్లా బకాష్ అధ్యక్షతన గంధమనేని శివయ్య భవన్లో జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణలు హాజరయ్యారు మహాసభల వేదిక పైకి ఆహ్వానం చేసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి ఆహ్వానం పలకగా మహాసభలు ప్రారంభమ య్యాయి .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుజిరి వ్యాపారస్తులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారందరికీ అండగా ఏఐటియుసి ఎర్రజెండా నిలబడిందని గౌరవంగా బ్రతికేలా గౌరవంగా వ్యాపారాలు చేసుకునేలా పోలీసు వేధింపుల నుండి మునిసిపల్ అధికారుల వేధింపుల నుండి గుజిరి వ్యాపారస్తులకు అండగా ఏఐటియుసి ఎర్రజెండా నిలబడిందని అందుకే ఈరోజు గుజిరి వ్యాపారస్తులందరూ ఐక్యంగా జిల్లాలో అనేక ప్రాంతాలు గుజిరి వ్యాపారస్తుల సంఘాలను ఏర్పాటు చేసుకొని నేడు ప్రథమ మహాసభను జరుపుకోవడం చాలా శుభ పరిణామమని సమస్య ఏదైనా వ్యక్తులు ఎవరైనా వారికి అండగా ఎప్పుడు ఎర్రజెండా నిలబడుతుంది అని వారు అన్నారుగుజిరి వ్యాపారస్తుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని మునిసిపల్ కార్పొరేషన్ పంచాయతీ ప్రాంతాలలో గుజిరి వ్యాపారాలు చేసుకోవడానికి స్థలాలు షాపింగ్ రూములు కేటాయించాలని బ్యాంకు నుండి రుణాలు ఇప్పించాలని వ్యాపారాలు చేసుకోవడానికి లైసెన్సులు మంజూరు చేయాలని పోలీసులు కూడా యూజరీ వ్యాపారస్తులపై చేస్తున్న దౌర్జన్యాలు అక్రమ కేసులు వేసివేయాలని సమస్యలను శాంతియుత సామరస్య వాతావరణంలో పరిష్కరించుకోవడానికి కృషి జరగాలి అని సమస్యల పరిష్కారం కు గుజిరి వ్యాపారస్తులు ఐక్యంగా ఉండాలని విస్తరణ నిర్మాణంపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని సమావేశం తీర్మానించింది ఇంకా ఈ సమావేశంలో గుజి రి వ్యాపారస్తుల కు అండగా ఏఐటీయూసీ నగర నాయకులు శ్రీనివాసులు వెంకటేష్ సురేష్ రైల్వే బాల మహేంద్ర రవి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చారు లత నాగరాజు వ్యాపార సంఘం నాయకులు దాము రాము శ్రీరాములు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల దాడుల నివారణకు చర్యలు చేపట్టండి

- అటవీశాఖ అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ఏనుగుల దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారులకు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు సూచించారు.

ఇటీవల కాలంలో చిత్తూరు పార్లమెంటు పరిధిలో గజరాజులు బీభత్సం సృష్టిస్తున్న నేపథ్యంలో అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందనీ వారి ప్రాణాలకు భద్రత కరువైందని ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు గ్రహించి, రైతుల రక్షణకు కల్పిం చాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే సమయంలో ఏనుగుల బారి నుండి పంట పొలాలు, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజే శారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో ఏనుగుల రాకను అడ్డుకునేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినా, ఏదో మార్గాన అడవుల నుంచి ఏనుగులు జనావాసాల్లోకి వస్తూ అలజడి సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులు కూడా ఆమేరకు జాగ్రత్తలు తీసుకుంటున్నా, గజరాజులు తమ ఉనికిని చాటుతూ రైతన్నలను భయబ్రాం తులకు గురి చేస్తున్నాయని అన్నారు. దీంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని చెప్పారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకునేందుకు తమ ప్రాణాలనే ఫణంగా పెడుతూవారి కుటుంబాలను వీధిన పడేస్తు న్నారని ఆవేధన వ్యక్తంచే శారు. ఏనుగుల దాడుల నుంచి తమకు రక్షణ కల్పించాలని రైతులు తనకు మొరపెట్టు కున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇదే అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.అటవీశాఖ అధికారులు కూడా గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు.

శ్రీసిటీకి మెరుగైన విద్యుత్ సరఫరా

- ఏపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర-సత్యవేడు: సెజ్ పరిధిలోని శ్రీసిటీకి మెరుగైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. శుక్రవారం శ్రీసిటీలోని విద్యుత్ విభాగపు అధికారులతో ఎపీఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను అనుగుణంగా పరిశ్రమలకు 24 గంటలూ విద్యుత్ సరఫరాను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు.శ్రీసిటీలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం బ్రేకర్స్ నిర్వహణా పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు.విద్యుత్ అంతరాయాలను నిరోధించేందుకు వీలుగా కొత్త రిలేస్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇక పరిశ్రమ పరిధిలో అంతర్గత విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకున్నట్లయితే అంతరాయాలను పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అవకాశం వుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ డిఎస్ వరకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు, డివిజనల్ ఇంజనీర్లు ఎన్. దేవాశీర్వాదం, పి. రవికుమార్, ఎపిట్రాన్స్కో డైరెక్టర్ జెవి రావు, చీఫ్ ఇంజనీర్ డివి కిషోర్ కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్, శ్రీసిటీ జనరల్ మేనేజర్ డి. నరసింహారెడ్డి. శ్రీసిటీ విద్యుత్ విభాగపు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వకుళామాత వారి ఆలయ తృతీయ వార్షికోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవకుళామాత వారి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.తిరుపతి సమీపాన పేరూరు బండపై వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామి తల్లియైన శ్రీ వకుళామాత ఆలయంలో శాస్త్రోక్తంగా ఉదయం నుండి రాత్రి వరకు కైంకర్యాలు నిర్వహించారు.నిత్య కైంకర్యాలు,మూలవర్లకు అభిషేకం ,అలంకారం, నివేదన చేపట్టారు.విష్వక్సేనారాధన, పుణ్యాహవచనము, అంకురార్పణం ,మహా శాంతిహోమం,పూర్ణాహుతి పూజలను నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు అష్టోత్తర శతకలశాభిషేకం,శుద్ధి, అక్షతారోపణ, బ్రహ్మఘోష, ఆచార్య బహుమానం చేపట్టారు.శ్రీ వకుళామాతకు రూ.4.50 లక్షల విలువైన బంగారు పూత వెండి కిరీటం బహుకరణశ్రీ వకుళామాత వారి ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్బంగా హైదరాబాద్ కు చెందిన ఆర్.అమరనాథ్, శైలజ దంపతులు వకుళామాత అమ్మవారికి రూ.4.50 లక్షల విలువైన బంగారు పూత పూసిన వెండి కిరీటాన్ని ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మీకి అందించారు.